1948

# వింధ్యరాణి

నిర్మాతలు
వైజయంతీ ఫిలిమ్స్

డి.వి. సుబ్బారావు
పుష్పవల్లి నటించినది



డైరెక్షన్: సి. పుల్లయ్య

...... జెమిని రిలీజ్......

వెల: 1 అణా

## నటీ నటులు

| | | | |
|---|---|---|---|
| పుష్పవల్లి .... | వింధ్యరాణి | రేలంగి .... | మంధ |
| జి. వరలక్ష్మి .... | శంప | ఎ. వి. సుబ్బారావు | శకట |
| హైమవతి .... | వాసంతి | శ్రీవత్సవ .... | ధనంజయ |
| జోషి .... | కిమని | వి. వి. కృష్ణయ్య | పండితరావు |
| సీతా బాయమ్మ .... | ధాత్రి | నారాయణస్వామి | సౌరి |
| కమల .... | సహదేవి | వెంకయ్య .... | వజ్రభట్టు |
| డి. వి. సుబ్బారావు | వింధ్యరాజు | బాలసుందర శాస్త్రి | మంత్రి |
| రమణ రావు .... | శివశ్రీ | నాగేశ్వరరావు .... | జయవీర |
| పండిట్ రావు .... | శతమిత్ర | లంక శర్మ .... | ఛన్న |

ధర్మకుడు : కవి :

సి. పుల్లయ్య పింగళి నాగేంద్రరావు

సహాయ దర్శకులు :

ఏ. వెంకటేశ్వర రావు .... సి. శ్రీనివాస రావు

నిర్వహణ :

ఎ. యస్. గిరి

అసిస్టెంట్లు :

ఏ. యస్. తనికాచలం

లంక శర్మ .... మంగరాజు

నిర్మాతలు :

వైజయంతీ ఫిలిమ్సు లిమిటెడ్, మద్రాసు

జెమినీ స్టూడియోస్‌లో తయారయినది



## వింధ్య రాణి

దుర్జయుడు, అన్నగారైన జయవీర సార్వభౌముని చంపించి వింధ్య రాజయాడు. జయవీర కుమారుడైన శివశ్రీ, వింధ్యరాజుపై పగసాధింప శతమిత్రునిచే, రహస్యంగా పెంచబడి యుక్తవయస్కుడై, సంకేతం పంపినప్పుడా ప్రతిజ్ఞను నిర్వహించి పితృఋణం తీర్చుకోడానికని వింధ్యరాజు కొలువులోనే చేరివున్నాడు.

అవంతి సామంతరాజు కూతురు. పురుషద్వేష. స్త్రీద్వేషి అయిన వింధ్య రాజామెను వివాహంలేకుండా రాణిగావుండే వింత ఏర్పాటుతో వంచించి తీసుకువచ్చి వింధ్యరాణిగా చాటాడు. ఈ రహస్యం శివశ్రీకి తెలిసింది. ఈ వంచన నుండి అవంతిని రక్షించాలని శివశ్రీ అనుకున్నాడు. అవంతికూడా శివశ్రీని గౌరవించింది. తెలియకుండానె ప్రేమించింది కూడా. ఉభయులూ చివరికి ప్రత్యక్షంగా ప్రేమపాశంలో చిక్కుకున్నారు. ఆ సమయంలోనే, శతమిత్రుడు, వింధ్యరాజుని చంపమని శివశ్రీకి సంకేతం పంపాడు. ప్రేమ మాహాత్మ్యంతో శివశ్రీలో ఉత్తమ క్షాత్రం ప్రకాశించి ఉంది. హత్యనీచమనిపించింది. కాని పగ సాధించాలి. చాలా సాహసం. అందు కవంతిప్రేమ అడ్డంగా తోచి, తమ మధ్య ఒక అఖాతం ఉందనీ తనను మరచి పొమ్మనీ అవంతికిచెప్పి శివశ్రీ ప్రతిజ్ఞా పాలనకై వెళ్లిపోయాడు. శివశ్రీ అన్న అఖాతం వింధ్యరాజే అని తోచి, ఆ రాత్రి అవంతి వింధ్యరాజును చంపి శివశ్రీని దక్కించుకోవాలని నిశ్చయించింది. ఆ రాత్రే, శివశ్రీ, వింధ్య రాజుమీదపడి లేపి, తన జన్మను ప్రకటించుకొని, పగ సాధింపవచ్చానని అట్టహాసంచేసి, విలపించే వింధ్యరాజును కరుణించి వెళ్లిపోయాడు. దిగ్భ్రాంతిలో పశ్చాత్తాపంతో సొమ్మసిలి ఉన్న వింధ్యరాజును అవంతివచ్చి ఛటాలునపొడిచి పారిపోయింది. గాయపడ్డ వింధ్యరాజు, భయ సంభ్రమాలతో, రహస్య మార్గం ద్వారా, పాతాళ కూపం తెరచిపెట్ట అంతర్ధానమయాడు ఏంచెయ్యాలనో ఏమయాడో-అవంతి వింధ్య రాజును హత్యచేసినందుకు శివశ్రీ ఆమెనసహ్యించుకొని పరిత్యజించాడు. ఆమె తిరగబడి శివశ్రీయే హంతకుడనిరాజభటులకప్పగించింది. శివశ్రీకి మరణశిక్ష పడింది కాని ఎవరి రహస్యాన్నీ బయట పెట్టకుండా శివశ్రీ మౌనంగా మరణ శిక్షను శిరసావహించటంతో అవంతిలో ఆందోళన బయలుదేరి చెరసాలకి వెళ్ళి శివశ్రీని తప్పించ ప్రయత్నించింది. ఆఘట్టంలో ఒకరికోసం ఒకరు ఆత్మహత్య చేసుకోబోవటం వింధ్యరాజు ప్రత్యక్షమైవారించి శివశ్రీకి రాజ్యం ఇచ్చివేసి అవంతీ శివశ్రీలకు పరిణయ మహోత్సవంచేసి అంతా మంగళం ప్రదం చేయటం జరిగింది.

## శివశ్రీ

మ॥ జనకుం చంపిన చంపుకేను ప్రతిహింసాదీక్షగై కొంటి
దానిని రక్తాక్షర పంక్తినానొసట అగ్నిస్ఫారజాజ్వల్యమౌ
ప్రణిధిఁ తీరుగ వ్రాయుమా లయముహూర్త బ్రహ్మవౌ నీదు
వ్రాలణుమాత్రంబును మాయనీను ప్రతి చర్యాపూర్తిపర్యంతమున్॥

## శంప

మందారములజన్మ మాకుకావాలోయి
భంభరాలెన్నెన్నొ పైన వ్రాలాలోయ్!
మూడుపేటలవారు మూగిరావాలోయి
ముక్కోటి ఘుమఘుమల ముద్దులందాలోయ్!
వన్నెరాగాలతో పాటపాడాలలోయి
అన్నిసరసాలతో ఆటలాడాలోయ్!
మరిపతివ్రతకాకే మగడుండవలెనాయె!
వింధ్యాద్రిమదన మా విన్నపమిదేనోయి॥

## వింధ్యరాజు

సీ॥ భగవానుడసురుల వంచించి యిడకున్న
సురలేక మనవేల్పుదొరలె లేరు
చాటుగా వాలిని స్రేటువేయకయున్న
శ్రీరాముకోత వాల్మీకివ్రాత
ధర్మరాజే అబద్ధము నాడకున్నచో
పాండవ వధకదా భారతంబు
బౌద్ధభిక్షుల చంపు బుద్ధిలేకున్నచో
శంకరాచారికి జయమెలేదు

గీ॥ వంచనయు వక్రశౌర్యమబద్ధ వచన
మన్యసంహారమాది దైవావతార
సుగుణములకోరి నములు సంక్షోభపడెదు
క్షీరసాగరమథన మీ సృష్టి యెవుడు॥



## శంప

రాజా! బలే రాజా! నీవే నారాజా! ఆహా నీవే నారాజా.
రాణీ ఎవరో ఎవరోరాణీ

నేనేగా నీరాణీ. నీతోనే నేరానా? రానా రానా రానా.
ఆహా హహా హహా హహా. ఓహో
నరే సరిలే. నీభరతం పడతాలే.

భామా మనోహరా! మదనా బలే బలే. ఏదీ ఏదీ కులుకే కులుకే
ఎపుడూ చెరలో నేనా రానే రా లేనా.

## వాసంతి

వీణా! పాడగదే సుగీతి. నవరాగాలే నూత్న స్వరాలే చిందేఅందాలుగా॥పా॥
భావం రాగం హృదయంలోనే విందులువిరిసే హాయిని తేవే.
తంత్రులుమ్రోగే కళ ఏపాటే! జీవనమే పాటగా ॥పా॥

## వజ్రభట్టు

క॥ పురివిప్పిన నెమిలిపరాక్ పరుగిడుచో బహుంపరాక్ పప పధ ధనిసా
గరిగరిసా నిధనిధపా సరిగమ పధనిసలపాట సానివౌ శంపా॥
క॥ గంధేభ గామినీమణి మంధుని గృహరాణి మాకుమరిమరి రాణీ
మంధరగిరి తుంగస్తని మాంధాతల నాటిరమణి మంజులభరణీ॥

## శంప

దొరికినాడవోయ్! నారాజా సరసుడ వీవేనోయ్ రాజా
మతగౌరవమే మనచాటోయ్! మరిమామయ్యా ఒకమాటోయ్!

## వాసంతి

ఎగిరి హాయి విహరించే చిలుకవు నీవేనా?
పంజరమే స్వర్గమా! చెరలోనే శౌర్యమా॥
వనములు తిలకించి ఫలహారము గావించి
తనివిగా సుఖముగా కలకల కలగానంతోహృదయసుధా దానంతో॥ఎ॥
గగనాలకు చెలరేగి వలయాల్ పల్టీల్ కొట్టీ
స్వతంత్ర జీవన జయమే లోకమంత చాటించి ॥ఎ॥

## అవంతి - శివశ్రీ

అవంతి :—ఓహో ! .... భ్రమరమా!

శివశ్రీ :—ఆహా ! .... కమలమా !

అ :—భ్రమర రాజకుమారా
భ్రమపడి యిటురాకోయ్ !

శి :—కమల రాజకుమారీ. నీ
పరిమళ మహిమేగా.

అ :—ఝుమఝుమ ఝుమఝుమ రాగమా

శి :—ఘుమ ఘుమ ఘుమ అనురాగమా.

అ :—భ్రమరమా !

శి :—కమలమా !

అ :—భ్రమరసరోజల ఖేలా

శి :—నవజీవన మోహనలీలా.

అ :—ఘనతరగల పై ఊగుతూ.

శి :—దళ దళముల పై తూగుతూ.

అ:—నందనమేగా

శి:—వెన్నెలయేగా

అ:—నదురా

శి:—బెదురా.

అ :—మధుర ప్రణయ పథాన

శి:—విహరణ పోవుదమా.

## అ వం తి

ఆహాహా ఇదా ప్రేమ । జీవనమాహా ప్రేమయే ॥
మోహనరాగాల్ అందించే । నిర్భయగీతాల్ పాడించే ॥



ఎన్నెన్నో వరాలాయే । ఎన్నెన్నో జయాలాయె ॥
జీవనమాహా ప్రేమేగా ॥
ఊహల నాహా ఊగించే । మధురవ్యూహాల్ రచియించే ॥
నూతన రాజ్యాలేలించే । ప్రణయానందం విరియించే ॥

## మంధుడు - శంప

మంధుడు :—మన అనురాగమె మధురగానముగ
కలసి పాడవే కలకంఠీ....
మనదాంపత్యమె మందాకినిగా
కలసిఆడవే కలహంసీ ॥

శంప :—భామా గోపీ. గోపీ భామా !
కృష్ణుడు వీడవి భ్రమపడకే ॥

మంధుడు :—గోపీ వినవే. భామా వినవే
గోపీ రూపున కృష్ణుడనే.

శంప :—మాయనెరుగవే మర్మ మెరుగవే
మాయా మోహన నాటకమే ॥

మంధుడు :—పతియే సతియని. సతియే పతియని
సతమతమయ్యే మతమిదియే ॥

## మంధుడు - శంప

యోగనిద్రానందజో కులుకుతూ లోవెలుగు చంద్ర జోజో !
యోగనిద్రానంద జో నాకంటి పాపాముకుంద జోజో ॥
క్షీరాబ్ధి కన్యలూచే వటపత్ర డోలలో ఊగి ఊగీ
యోగనిద్రానంద జో శృంగార కృష్ణ గోవింద జోజో
ఏ నిద్ర కే యోగమో ఉలికులికి ఏ సృష్టికలగందువో
యోగనిద్రానంద జో శ్రీ వింధ్య రాజరాజేంద్ర జోజో ॥

# వింధ్య రాణి

| | | |
|---|---|---|
| ఛాయాగ్రహణం | ... | పి. వి. రామకృష్ణన్ |
| అసిస్టెంట్లు | ... | టి. ఆర్. రాజాబహద్దర్ |
| | ... | యమ్. యమ్. శర్మ |
| లైటింగు | ... | ఆర్. కె. జయరామన్ |
| ఫిల్మ్ | ... | యస్. వి. గోపాలరావు |
| శబ్దగ్రహణం | ... | యస్. సి. గాంధి |
| అసిస్టెంట్లు | ... | కె. సి. శేఖర్ |
| | ... | జి. సుందరరామన్ |

ఆర్. సి. ఎ లో రికార్డు చేయబడింది

| | | |
|---|---|---|
| కళాదర్శకుడు | ... | కె. ఆర్. శర్మ |
| సెట్టింగులు | ... | వి. యి. నారాయణయ్యర్ |
| సీనులు | ... | జ్ఞానాయుధం |
| కాస్ట్యూములు | ... | సయ్యద్ అహమ్మద్ |
| అసిస్టెంటు | ... | శ్రీరాములు |
| అలంకారం | ... | కన్నయ్య |
| మేకప్ | ... | యస్. సహదేవరావు |
| అసిస్టెంట్లు | ... | బి. రామకృష్ణరావు |
| | ... | పు. సి. చెల్లపిళ్లె |
| | ... | యు. నరసింహారావు |
| | ... | కె. శ్రీనివాసన్ |
| ఎడిటింగు | ... | యన్. ఆర్. కృష్ణస్వామి |
| అసిస్టెంట్లు | ... | జె. బాలకృష్ణన్ |
| | ... | ఎ. పరమశివన్ |
| ప్రోసెసింగు | ... | వి. రామస్వామి |
| అసిస్టెంట్లు | ... | ఆర్ రంగస్వామి |
| | ... | వి. రాదాకృష్ణ |
| నృత్యం | ... | జయశంకర్ |
| సంగీతం | ... | యస్. రాజేశ్వరరావు |
| ఆర్కెస్ట్రా | ... | జెమిని ఆర్కెస్ట్రా |

డిస్ట్రిబ్యూటర్లు:

## జెమిని పిక్చర్సు సర్క్యూట్ లిమిటెడ్

మద్రాసు మధుర బెంగళూరు ఎర్నాకులం

సబ్ డిస్ట్రిబ్యూటర్లు:

ఆంధ్ర రాయల సీమ హైదరాబాదులకు

ఛత్రియా టాకీ డిస్ట్రిబ్యూటర్సు బెజవాడ—సికింద్రాబాదు

Ananda Vikatan Press, Madras—MS. 110—B—5000—8-1-48